

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## నేడు కలెక్టరేట్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ నిర్వహణ

- మీకోసం - ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం

- జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల



**నెల్లూరు కలెక్టరేట్, నవంబర్ 23, ప్రభాతవార్త:** ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను ఈ సోమవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణం నందు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల తెలిపారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. అర్జీదారులు తమ అర్జీలను అధికారిక వెబ్‌సైట్ మీకోసం.ఏపి.జివోవి.ఇన్ ద్వారా నమోదు చేసుకోవచ్చును. అర్జీ స్థితి లేదా ఇతర వివరాలకు సంబంధించి సమాచారం కోసం నేరుగా 1100 కాల్ సెంటర్ ను సంప్రదించవచ్చును. కార్యక్రమం సజావుగా సాగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. వీటిలో సహాయకులతో కూడిన అర్జీ స్వీకరణ కౌంటర్లు, రిసెప్షన్ సదుపాయం, జిల్లా మరియు మండల స్థాయి అధికారుల హాజరు, వికలాంగులకు ప్రత్యేక సదుపాయాలు, తాగునీటి సౌకర్యం, అర్జీల పర్యవేక్షణ తదితర ఏర్పాట్లు చేయడమైనది. అర్జీదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కలెక్టర్ ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, నవంబరు 23, ప్రభాతవార్త :** మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి ఆదివారం సాయంత్రానికి 18500 క్యూసెక్కుల వంతునవరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయం లో 75.107 టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 200, ఎన్ఎఫ్‌సికి 500, పెన్నా డెల్టాకు 27300, కండలేరు వరద కాలువకు 2000 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 100.188 మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

## శ్రీ సత్యసాయి బాబాకి ఘన నివాళులు అర్పించిన ఎస్పీ



**నెల్లూరు క్రైమ్, నవంబర్ 23, ప్రభాతవార్త:** జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రముఖ ఆధ్యాత్మిక గురువు భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శత జయంతి ఉత్సవాల సందర్భంగా వారి చిత్రపటానికి ఆదివారం జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు. సత్య సాయి బాబా సేవా సమితి ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా లక్షలాది ప్రజలకు ఉచిత వైద్య సహాయం, విద్య, తాగునీటి ప్రాజెక్టులు, సేవా కార్యక్రమాలు అందించడం విశేషమన్నారు. బాబా సేవా మార్గం అనుసరణీయమైనదని, ఆయన ఎల్లప్పుడూ సమాజ సంక్షేమం కోసం పని చేశారని అన్నారు. పాటు అడిషనల్ యస్.పి.(అడ్మిన్) సిహెచ్. సౌజన్య, ఎస్బి డిఎస్పీ శ్రీనివాసరావు, రూరల్ డిఎస్పి గట్టమనేని శ్రీనివాసరావు, ఏఆర్ డిఎస్పి చంద్రమోహన్, ఆర్ఐరాజారావు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రి నారాయణ చొరువతో నెరవేరనున్న నెల్లూరు వాసుల చిరకాల స్వప్నం

- నెల్లూరులో ఆధునిక హంగులతో నిర్మితం కాబోతున్న నూతన మార్కెట్ యార్డు సముదాయం
- నెల్లూరు- నరుకూరు రోడ్డులో స్థలాన్ని పరిశీలించిన రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ
- బ్లూప్రింట్ ద్వారా మార్కెట్ యార్డు నమూనాను పరిశీలించి అధికారులకు దిశానిర్దేశం చేసిన మంత్రి
- దేశంలోనే మొట్టమొదటిసారిగా నెల్లూరులో ఆధునిక టెక్నాలజీతో మార్కెట్ యార్డును నిర్మించబోతున్నట్లు స్పష్టం చేసిన మంత్రి నారాయణ



**నెల్లూరు, నవంబర్ 23, ప్రభాతవార్త-వైద్యం** నెల్లూరు నగర వాసుల చిరకాల స్వప్నం నెరవేర్చేల రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ వ్యూహాత్మకంగా ముందుకు అడుగులు వేస్తున్నారు. ఈ క్రమంలో దేశంలోనే మొట్టమొదటిసారిగా మరెక్కడ లేని విధంగా అత్యాధునిక టెక్నాలజీతో రూపొందించిన మార్కెట్ యార్డును నెల్లూరులో నిర్మించేందుకు వ్యూహరచన చేపట్టారు. ఈ నేపథ్యంలో ఆదివారం నెల్లూరు నరుకూరు రోడ్డులో ఆధునిక హంగులతో తీర్చిదిద్దనున్న మార్కెట్ యార్డుకి సంబంధించిన స్థలాన్ని మంత్రి నారాయణ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డు నమూనాను బ్లూ ప్రింట్ ద్వారా అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అత్యాధునిక వసతులతో కూడిన మార్కెట్ యార్డుని ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టాలని అధికారులని మంత్రి ఆదేశించారు. యార్డులో అవసరమైన అన్ని వసతులు కల్పించాలన్నారు. ఈ మార్కెట్ యార్డులో ప్రజలకు అవసరమైన అన్ని వస్తు సామాగ్రి ఒకే చోట లభ్యమయ్యేలా రూపొందించినట్లు మంత్రి స్పష్టం చేశారు. అందుకు తగినట్లు రూపకల్పన చేయాలంటూ అధికారులను మంత్రి నారాయణ ఆదేశించారు. తద్వారా దేశంలోనే మరెక్కడా లేని విధంగా మొట్టమొదటిసారిగా నెల్లూరులో మార్కెట్ యార్డు రూపుదిద్దుకోబోతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ నందన్, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, నారాయణ విద్యాసంస్థల జీఎం వేమిరెడ్డి విజయ భాస్కర్‌రెడ్డి, టీడీపీ ముఖ్య నేతలు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నెల్లూరులో ట్రాఫిక్ సమస్యకు చెక్





**నెల్లూరు, నవంబర్ 23, ప్రభాతవార్త-వైద్యం :** రూ.1.39 కోట్లతో నగరంలోని పలుచోట్ల ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటుఎంపీ వేమిరెడ్డి, అధికారులు ప్రజా ప్రతినిధులతో కలిసి ట్రాఫిక్ సిగ్నల్స్ పాయింట్స్ ప్రారంభించిన రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి నగరంలో ఏడు చోట్ల సిగ్నలింగ్ వ్యవస్థ ఏర్పాటుసిగ్నల్స్ లో ప్రజలు తూచా తప్పకుండా పాటించాలన్న మంత్రి అక్రమ కట్టడాల తొలగింపునకు ఆక్రమణదారులు సహకరించాలన్న మంత్రి నారాయణనెల్లూరులో ట్రాఫిక్ సమస్యకు చెక్ పెట్టేందుకు సిగ్నల్స్ పాయింట్లు ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు. మంత్రి ఆదేశాలతో రూ.1.39 కోట్ల నిధులు వెచ్చించి నెల్లూరు నగరంలోని హరనాథపురం, రామలింగాపురం, వీఆర్సీ, కనకమహల్ సెంటర్ లలో ట్రాఫిక్ సిగ్నల్స్ ను ఏర్పాటు చేశారు. ఈ ట్రాఫిక్ సిగ్నల్స్ ను రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, రూరల్ టీడీపీ నేత కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, ఎస్పీ అజితా వేజెండ్ల లతో కలిసి ప్రారంభించారు.

**రాష్ట్ర మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ**

కార్పొరేషన్ పరిధిలో అభివృద్ధి పనులు శరవేగంగా సాగుతున్నాయన్నారు. ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి నగరంలో ఏడు చోట్ల సిగ్నలింగ్ వ్యవస్థను ఏర్పాటు చేసారని తెలిపారు. ఈ క్రమంలో నాలుగు చోట్ల లాంఛనంగా ప్రారంభించినట్లు తెలియజేశారు. సిగ్నల్స్ ని ప్రజలు తూచా తప్పక పాటించాలన్నారు. సమస్య పరిష్కారానికి సహకరించాలని సూచించారు. ఎల్ ఆర్ ఎస్, బీపిఎస్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అక్రమకట్టడం దారులు తప్పులు సరిదిద్దుకోవాలని సూచించారు. నెల్లూరులో వరద ముంపునకు కాలువలపై అక్రమణలే కారణమని, అందువల్లే 2019 లో సగం నగరం నీట మునిగిందని గుర్తు చేశారు. అప్పటి సీఎం చంద్రబాబు ఇక్కడే బస చేసి సహాయచర్యలు చేయించారన్నారు. పూడికతీత పనుల వల్ల గత నెలలో తుఫాన్ ముప్పును తప్పించగలిగామని చెప్పారు. కాలువలు వెడల్పు చేస్తే తప్ప పూర్తి స్థాయిలో ముంపును నివారించలేమన్నారు. అక్రమ కట్టడాల తొలగింపునకు ఆక్రమణ దారులు సహకరించాలని తెలియజేశారు. ఆక్రమణల్లో పేదలు ఉంటే వారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తామన్నా రు. అప్పులు కడుతూనే అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామన్నా రు.

**ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ**

ట్రాఫిక్ సిగ్నల్స్ ని ప్రజలు కచ్చితంగా ఫాలో కావాలన్నారు. అప్పుడే ఫలితం లభిస్తుందని తెలిపారు. కమాండ్ కంట్రోల్ నుంచి పోలీసులు నిరంతర పర్యవేక్షణ చేయాలన్నారు. రాష్ట్రంలో ఈజ్ ఆఫ్ డూయింగ్ తీసేసి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ని సీఎం తీసుకొచ్చారని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనలకు అనుగుణంగా రాష్ట్రంలో అభివృద్ధి ఉరకలేస్తోంద న్నారు. మంత్రి నారాయణ నెల్లూరువాసి కావటం మన అదృష్టం అన్నారు. నిధుల కొరత ఉన్నా తనదైన శైలిలో నెల్లూరు సిటీ, రూరల్ అభివృద్ధికి కృషిచేస్తున్నారని కొనియాడారు.

**నెల్లూరు రూరల్ టీడీపీ ఇంచార్జి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ**

మంత్రి నారాయణ చొరవతో నెల్లూరులో అభివృద్ధి పరుగులు పెడుతోందని..ట్రాఫిక్ సమస్యకు చెక్ పెట్టేందుకు ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు చేసారని..కార్పొరేషన్ పరిధిలో అవసరమైన అన్ని చోట్లా ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు కాబోతున్నాయన్నారు.. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ ,నారాయణ విద్యాసంస్థల జీఎం వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్ళపాక అనురాధ, టిడిపి ముఖ్య నేతలు డివిజన్ ప్రెసిడెంట్లు తదితరులు పాల్గొన్నారు

## కావలి ఐఎంఎ కు ఉత్తమ సేవ పురస్కారాలు ప్రధానం



**కావలి, నవంబర్ 23, ప్రభాతవార్త:** కావలి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐ.ఎం.ఎ)కు అన్నమయ్య జిల్లా రాజంపేటలో జరిగిన 67వ జాతీయ కాన్ఫరెన్స్ నందు సోషల్ సర్వీసెస్,బెస్ట్ సెక్రెటరీ నమస్కారాల ను ప్రధానం చేయడం జరిగింది.ఈ పురస్కారాలను జాతీయ ఐఎంఎ ప్రెసిడెంట్ మరియు రాష్ట్ర ఐఎంఎ ప్రెసిడెంట్,సెక్రటరీల చేతుల మీదుగా కావలి ఐఎంఎ ప్రెసిడెంట్ డాక్టర్ కె.సుబ్బారావు,సెక్రటరీ డాక్టర్ గోపి,ట్రెజరర్ డాక్టర్ శివప్రసాద్ లు అందుకోవడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడారు ఐఎంఎ ఆధ్వర్యంలో 2024,25 ఆర్థిక సంవత్సరంలో నిర్వహించిన పలు సేవా కార్యక్రమాలను చేపట్టినందుకు గాను,ప్రజలకు ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం,రక్తదాన శిబిరాలు నిర్వహించడం,సర్వైకల్ క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్ లకు సంబంధించిన ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించినందుకు గాను ఈ పురస్కారాలను అందజేయడం జరిగిందని తెలియజేశారు.ఐఎంఎ కుటుంబ సభ్యులు, తదితరుల సహాయ సహకారాలతో ఈ పురస్కారాలను అందుకోవడం జరిగిందని తెలియజేశారు.సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ పురస్కారాలను అందుకున్న సందర్భంగా ఐఎంఎ కు పలువురు అభినందనలు తెలియజేశారు.

## అవార్డుకి ఢిల్లీ అభివృద్ధికి లొల్లి

- ఉత్తమ పంచాయతీ అంటే ఇదేనా?
- పంచాయతీ మోటర్ కనెక్షన్ తో వాటర్ ప్లాంట్





**కొడవలూరు, నవంబర్ 23 ప్రభాత వార్త:** ఉత్తమ పంచాయతీ అవార్డు అనేది గ్రామ పంచాయతీ పనితీరును జాతీయ ప్రాధాన్యతలకు అనుగుణంగా చేసే కృషిని గుర్తించి ప్రోత్సహించేందుకు ఇచ్చే పురస్కారం. కొడవలూరు మండలంలోని మిక్కిలింపేట పంచాయతీలో అభివృద్ధి నోచుకోక వీధులోచెత్త, సైడ్ కాలువలలో పూడిక, వీధి కొళాయిలకు ట్యాపులు,వడ్డీ పాలెం కాలనీలో దిష్టిబొమ్మల మినీ వాటర్ ట్యాంక్, జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా చెత్త సంపద తయారీ కేంద్రం నిరుపయోగంగా సమస్యలు ఉన్నాయని ప్రజలు తెలియజేశారు.గ్రామంలో త్రాగునీరు మోటర్ ఉంటే అక్కడి నుండే మినర్ వాటర్ ప్లాంట్ కు సరఫరా తీసుకోవడం గమనార్హం, ఈ పంచాయతీలో సమస్యలు చెప్పలేనివన్నీ ఉంటే గ్రామీణ పాలన మెరుగుపరచడంలో పనులు చేయక విఫలమై ఉంటే ఉత్తమ అవార్డులు, ప్రశంస పత్రాలు నగదు రూపంలో బహుమతులు పొందుతూ ప్రజా సమస్యలను గాలికి వదిలేశారు. క్షేత్రస్థాయిలో అధికారులు గ్రామపంచాయతీని పరిశీలన చేస్తే సమస్యలు వెలుగులోకి వస్తాయని ప్రజలు కోరుతున్నారు.



## ఆదిలక్ష్మీ దేవి ఆలయ పునర్‌నిర్మాణానికి మంత్రి ఆనం శంకుస్థాపన





**రాపూరు, నవంబరు 23 ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ ఆదిలక్ష్మీ అమ్మవారి ఆలయాన్ని పునర్ నిర్మించేందుకు ఆదివారం ఉదయం 9.34 గంటలకు రాష్ట దేవాదాయ శాఖా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి శంకుస్థాపన కార్యక్రమం వెంకటగిరి ఎమ్మెల్యే కురుగోండ్ల రామకృష్ణతో కలసి నిర్వహించారు. కోనకు చేరుకున్న మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ముందుగా శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహస్వామి, శ్రీ ఆదిలక్ష్మీ అమ్మవారు, శ్రీ అంజనేయ స్వామి వార్లను దర్శించుకోని పూజలు నిర్వహించారు. అనంతరం వేదపండితుల వేదమంత్రోచ్చరణల మద్య రూ. 6 కోట్ల 50 లక్షలతో అమ్మవారి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాపూరు మండల తెలుగుదేశం పార్టీ ఆధ్యక్షుడు చెన్ను అశోక్ రెడ్డి, పెంచలకోన దేవస్థానం మాజీ ఛైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డి, రాపూరు సోసైటీ ఆధ్యక్షుడు దందోలు వెంకటేశ్వర రెడ్డి మాజీ ఆధ్యక్షుడు చెన్ను బాస్కర రెడ్డి, రాపూరు క్లస్టర్ 3 ఇన్‌చార్జ్ నల్లవడ్ల వెంకటరమణా రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మూరంరెడ్డి మధుసూధన్ రెడ్డి, ఆలయ ఉప కమీషనర్ పొరెడ్డి శ్రీనివాసుల రెడ్డి, ఆలయ ప్రధానార్చకులు గుండ్లూరు రామయ్య స్వామి, పెంచల పెంచలయ్య స్వామి, ముఖ్య అర్చక స్వామి గుండ్లూరు శశి స్వామి, పలువురు అర్చకులు, వేదపండితులు పాల్గోన్నారు.

## శాశ్వత ధర్మకర్తగా 'కాటంరెడ్డి' నియామకం




**ఆత్మకూరు, నవంబరు 23, ప్రభాతవార్త :** ఆత్మకూరు పట్టణంలోని బైపాస్‌రోడ్డు వద్ద వెలసియున్న శ్రీ అభయాంజనేయస్వామి దేవాలయం ఆలయ శాశ్వత ధర్మకర్తగా కాటంరెడ్డి రవీంద్రారెడ్డి ప్రమాణస్వీకారోత్సవం ఆదివారం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర దేవాదాయ-ధర్మాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి హాజరయ్యారు. ఈసందర్భంగా కాటంరెడ్డి రవీంద్రారెడ్డిని ఆలయ శాశ్వత ధర్మకర్తగా నియమిస్తూ ఆలయప్రాంగణంలో ప్రమాణస్వీకారాన్ని దేవాదాయ శాఖాధికారులు నిర్వహించారు. మొదటగా వేదపండితుల , పూజారుల మంత్రోచ్ఛరణల నడుమ పూర్ణకుంభంబంతో మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి ఘనంగా స్వాగతం పలికారు.ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్వహణను కాటంరెడ్డి రవీంద్రారెడ్డికి అప్పగిస్తూ మంత్రి ఆనం ప్రమాణస్వీకారం చేయించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయాల పరిరక్షణ చేపట్టడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, భక్తుల మనోభావాలను గౌరవిస్తూ ఆధ్యాత్మికత ఉట్టిపడేలా రాష్ట్రంలో అన్ని దేవాలయాల నిర్వహణ చేపడుతున్నా మన్నారు. ఆంజనేయస్వామి ఆశీస్సులతో కాటంరెడ్డి రవీందర్‌రెడ్డి ఈ దేవాలయాన్ని ఎంతో వైభంగా వెలిగేలా కృషి చేయాలని, ఈ ఆలయ అభివృద్ధికి తాను పూర్తిసహకారం అందిస్తామన్నారు. తమ ప్రభుత్వం రాష్ట్రంలో ప్రతి ఒక్క మతాల వారిని గౌరవిస్తూ అందరినీ సమానంగా చేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు ప్రాంత కూటమి నేతలు, అధికారులు, ప్రజలు భారీగా పాల్గొన్నారు.

## భగవాన్ శ్రీ సత్యసాయిబాబా సేవలు విశ్వవ్యాప్తం

- సత్య సాయిబాబా స్ఫూర్తితో ప్రతిఒక్కరూ సేవాభావం అలవరచుకోవాలి
- జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు
- కలెక్టరేట్లో ఘనంగా సత్య సాయిబాబా శత జయంతి వేడుకలు




**నెల్లూరు కలెక్టరేట్, నవంబర్ 23,** ప్రభాతవార్త భగవాన్ శ్రీ సత్య సాయిబాబా సేవలు విశ్వవ్యాప్తం వారి సందేశాలు కోట్లాదిమంది భక్తుల హృదయాల్లో సంక్షిప్తంఖిఖి అని జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు సత్యసాయిబాబా సేవలను కొనియాడారు. ఆదివారం ఉదయం కలెక్టరేట్ తిక్కన ప్రాంగణంలో భగవాన్ శ్రీ సత్యసాయిబాబా శత జయంతి వేడుకలను జ్యోతి ప్రజ్వలనతో బాబా భక్తుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. తొలుత సత్యసాయిబాబా చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. శతజయంతి వేడుకల పతాకాన్ని ఆవిష్కరించారు. పూజాకార్యక్రమాలతో బాబా సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు భగవాన్ సత్యసాయి బాబా జయంతిని రాష్ట్రపండుగగా రాష్ట్రప్రభుత్వం ప్రకటించి, రాష్ట్రమంతా పండుగవాతావరణంలో వేడుకలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సత్యసాయిబాబా తన సేవలతో మారుమూల గ్రామమైన పుట్టపర్తికి ప్రపంచస్థాయిలో గుర్తింపు తీసుకొచ్చారని, రాయలసీమ ప్రజల దాహర్తి తీర్చిన మానవతామూర్తిగా సత్య సాయిబాబా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. పేదలకు ఉచిత విద్య, అత్యాధునిక వైద్యరంగాల్లో బాబా సేవలు విశ్వవ్యాప్తంగా ప్రసిద్ధి చెందాయన్నారు. భగవాన్ సత్యసాయి బాబా ప్రేమ, శాంతి, మానవత, సేవ వంటి విలువలను ఆచరణలో చూపిన మహాత్ముడిగా ప్రపంచ వ్యాప్తంగా గౌరవింపబడుతున్నా రన్నారు. స్వామి స్థాపించిన శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ ద్వారా నేటికీ విద్య, వైద్యం, తాగునీరు, గ్రామీణాభివృద్ధి రంగాల్లో విశిష్ట సేవలు అందుతున్నాయని చెప్పారు. తన సేవ,బోధనలతో దైవ సమానులుగా భక్తుల హృదయాల్లో సత్యసాయిబాబా పదిలంగా నిలిచిపోయారన్నారు. బాబాను స్ఫూర్తిగా తీసుకుని ప్రతిఒక్కరూ సమాజానికి తమ వంతు సేవ చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అనంతరం భగవాన్ సత్యసాయిబాబా శత జయంతి సందర్భంగా కేక్‌ను కట్‌చేసి అందరికి పంచిపెట్టారు. పేదలకు దుప్పట్లు, చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌వో విజయకుమార్, సమాచాశాఖ డిప్యూటీ డైరెక్టర్ వేణుగోపాల్, కలెక్టరేట్ ఏవో తుమ్మా విజయకుమార్, సత్యసాయిసేవాసంస్థ సభ్యులు సురేష్ సింగ్, శేషు, నాగలక్ష్మి, జీవన్‌శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి రైతన్న మీ కోసం కార్యక్రమం



**ఉదయగిరి, నవంబర్ 23, ప్రభాతవార్త :** ఉదయగిరి డివిజన్ పరిధిలోని సోమ వారం నుంచి 29వ తేదీ వరకు ఆరు రోజుల పాటు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఇన్‌ఛార్జి ఏడీఏ పి.చెన్నారెడ్డి తెలిపారు. ఆయన ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని క్షేత్ర స్థాయి వ్యవసాయ సిబ్బంది ప్రతి రైతు ఇంటికి వెళ్లి సీఎం చంద్రబాబు సందేశం వినిపించాలన్నారు. రైతులకు ఏమైనా పంటల పట్ల సందేహాలు ఉంటే నివృత్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం ప్రతి మండలంలో నిర్వహించాలని సహాయ వ్యవసాయ సంచాలకులు ఇన్‌చార్జి పి.చెన్నారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సేవ కేంద్రం సిబ్బంది, వ్యవసాయ అనుబంధ శాఖల సిబ్బంది ప్రకృతి వ్యవసాయ సిబ్బంది గ్రామాలలోని ప్రతి ఇంటికి వెళ్లి రైతు కుటుంబాల ఇంటికి వెళ్లి సీఎం చంద్రబాబు సందేశం వినిపించాలన్నారు. నీటి లభ్యత డిమాండ్ ఆధారిత పంటలు సాగు చేయుట టెక్నాలజీ ద్వారా పంటలు పండించుట ఫుడ్ ప్రాసెసింగ్ ప్రభుత్వం నుంచి మద్దతు అనే ఐదు అంశాలు మీద రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. రైతులకు కావాల్సిన ఇన్‌పుట్స్ వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్లు వివరాలు సేకరించి ఏపీ ఏఐ ఎంపీ యాప్ ద్వారా నమోదు చేసి రాబోవు సీజన్‌కు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయుట జరుగుతుందని తెలిపారు. రైతులకు పెట్టుబడి సాయంగా అన్నదాత సుఖీభవ కార్యక్రమం నిర్వహించామని అన్నారు. పారి రైతులకు కూడా పెట్టుబడి పెట్టేందుకు ముందుకు ప్రభుత్వం వచ్చిందని తెలిపారు.

## ఆత్మ నిర్భర భారత్ కార్యశాల ఇంటింటా స్వదేశీ ప్రతి ఇంటా స్వదేశీ



**ఉదయగిరి, నవంబర్ 23, ప్రభాతవార్త :** ఉదయగిరి మండల పరిధిలోని ఆదివారం ఆత్మ నిర్భర్ భారత్ కార్యశాల ఇంటింటా స్వదేశీ ప్రతి ఇంటా స్వదేశీ కార్యక్రమం నిర్వహించారు. మాట్లాడుతూ ఆత్మ నిర్భర భారతలో భాగంగా స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించటం గ్రామాల ఆర్థిక అభివృద్ధి పెంపొం దించడానికి మన వస్తువులను మనమే వాడుకున్నాం విదేశీ వస్తువుల మీద ఆధారపడకుండా స్వదేశీ వస్తువు లను వినియోగిద్దాం. ఈ నినాదం ప్రజలతో ప్రతి ఇంటికి తీసుకెళ్తున్నాం ప్రజలను జాగృతి పరుస్తున్నాం. బీజేపీ మండలపార్టీ ఆధ్వర్యంలో ఉదయగిరి మండలం కుర్రపల్లి, శకునాలపల్లిలో, బోడబండ, పుల్లా యపల్లి, లింగనేనిపల్లి, కృష్ణారెడ్డిపల్లి, గంగిరెడ్డిపల్లిలో ప్రజల్లో ప్రజల్లో విశేష స్పందన ప్రజల్లో కలిగిందన్నారు. ఉదయగిరి బీజేపీ మండల పార్టీ ప్రధాన కార్యదర్శిలు మాధవరెడ్డి, శ్రీహరి, సీనియర్ నాయకులు గడ్డం ప్రసాద్, మన్నేటి శ్రీనివాసులురెడ్డి, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహ మంజూరుకై దరఖాస్తు చేసుకోండి



**వింజమూరు, నవంబర్ 23, ప్రభాతవార్త :** వింజమూరు మండలంలో ఇళ్లులేని నిరుపేదలు తన గృహ మంజూరుకై దరఖాస్తు చేసుకోవాలని సొసైటీ చైర్మన్ చల్లా వెంకటేశ్వర్లు యాదవ్ కోరారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని నిరుపేదలకు ఇంటి నిర్మాణాలు చేపట్టాలని ఎంతో ప్రతిష్టాత్మకంగా కార్యక్రమాన్ని అమలు చేస్తుందని ఆయన తెలిపారు. ప్రస్తుతం సచివాలయాల అధికారులు డిజిటల్ అసిస్టెంట్ ద్వారా ఈ దరఖాస్తు ప్రక్రియను చేపట్టవచ్చని ఆయన తెలిపారు. ఈ ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం రూ.2లక్షలు అందిస్తుందని తెలిపారు. ఉదయగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కాకర్ల సురేష్ తన నియోజకవర్గంలో ఇళ్లు లేని నిరుపేదలు ఉండకూడదని లక్ష్యంతో కృషి చేస్తున్నారని తెలిపారు. పేద బడుగు, బలహీన వర్గాలు ప్రజలు తమకు ఇల్లు లేదని బాధపడకూడదు అని, ప్రతి ఒక్కరికి అవకాశాన్ని కల్పిస్తుందని ఆయన తెలిపారు. ఇల్లులేని నిరుపేదలు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకొని తన సొంతింటి కళను నెరవేర్చుకోవాలని ఆయన కోరారు.

## ఏఈ మధుబాబు సేవలు భేష్



**వలేటివారిపాలెం నవంబరు 23, ప్రభాతవార్త :** వలేటివారిపాలెం విద్యుత్ ఏఈ టి మధుబాబు సేవలను పలువురు ప్రశంసి స్తున్నారు. గత కొంతకాలంగా ఆయన సమస్యలపై వెంటనే స్పంది స్తున్నారు. తన సిబ్బందిని అప్రమత్తం చేసి ప్రజలకు సకాలంలో విద్యుత్ సేవలందించడంలో ఆయన మంచిపేరు తెచ్చుకున్నారు. ఇందులో బాగంగానే గత మండల సమావేశంలో పోలినేనిపాలెంలో ఎస్సీ కాలనీలో ఒక కేబుల్ వైర్ తెగి కొన్ని గృహములకు విద్యుత్ అంతరాయం కలిగిందని ఎంపీటీసీ చింతలపూడి రవీంద్ర సమస్య ను అధికారుల దృష్టికి తీసు కెళ్లారు. ఏఈ టి.మధుబాబు సిబ్బం దిని అప్రమత్తం చేశారు. తన సిబ్బంది వెంకటేశ్వర్లుతో కొత్త కేబుల్ ఇచ్చి వైర్‌ని ఏర్పాటు చేసి విద్యుత్తును పునరుద్ధించారు. అదేవి ధంగా పశ్చిమ ప్రాంతంలోని పలు గ్రామాల్లో విద్యుత్ సమస్యలపై ఆయన వెంటనే స్పందిస్తున్నారు. దీంతో పలువురు మండల వాసులు ఆయన సేవలను ప్రశంసిస్తున్నారు.

## చెకుముకి టాలెంట్ టెస్టులో గాంధీజనసంఘం విద్యార్థులు



**సంగం నవంబర్ 23 ప్రభాతవార్త :** జిల్లా స్థాయిలో జరిగిన చెకుముకి టాలెంట్ టెస్టులో సంగం మండలం గాంధీజనసంఘం జిల్లా పరి షత్ ఉన్నతపాఠశాల విద్యార్థులు టాప్3లో నిలి చారు. విజేతలుగా విద్యార్థులు భాను ప్రకాష్, సంతోష్, మహాలక్ష్మీ, బృందాన్ని ప్రధానో పాధ్యా యురాలు రమదేవి, బోధన సిబ్బంది అభినందించారు.

## పెన్నా పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**పొదలకూరు, నవంబర్ 23, ప్రభాతవార్త :** బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడి ఉన్నందున రానున్న నాలుగైదు రోజులపాటు భారీ వర్ష సూచనల నేపథ్యంలో సోమశిల రిజర్వాయర్ నుంచి పెన్నా నదికి నీటిని విడుదల చేయడం జరుగుతుంది. పొదలకూరు మండలంలో పెన్నా నది పరివాహక ప్రాంత గ్రామాలైన సూరా యపాలెం, విరువూరు, మహమ్మదాపురం గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ శివరామకృష్ణారెడ్డి సూచించారు. ఆదివారం సోమశిల రిజర్వాయర్ నుంచి 27,300 క్యూసెక్కుల నీటిని పెన్నా నదికి విడుదల చేయడం జరిగిందని, రిజర్వాయర్ కు వచ్చే ఇన్ఫ్లోను బట్టి అది పెరగవచ్చన్నారు. అందువల్ల పెన్నా నది పరివాహక గ్రామాలైన సూరాయపాలెం, విరువూరు, మహమ్మదాపురం గ్రామాలలోని పశువుల కాపర్లు, రైతులు నది వైపు వెళ్లకుండా అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు.

## అంగన్‌వాడీ ప్రీప్రైమరీ స్కూల్స్‌ను బలోపేతం చేయాలి



**అనంతసాగరం, నవంబరు 23 ప్రభాతవార్త :** అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అనంతసాగరం ప్రాజెక్ట్ మహాసభను ఆదివారం నిర్వహించారు. మర్రిపాడు, అనంతసాగరం మండలాల అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్లు హాజరయ్యారు. ఈమహాసభకు ముఖ్య అతిథిగా అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి వై.సుజాతమ్మ హాజరయ్యారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్‌వాడీలకు వేతనాలు పెంచుతామని చెప్పి 15 నెలలు కావస్తున్నా వేతనాల పెంపు గురించి మాట్లాడడం లేదన్నారు. ప్రీస్కూల్‌ను బలోపేతం చేయాలని, 3నుండి6సంవత్సరాల పిలలు అంగన్‌వాడీ కేంద్రాల్లో ఉండేలా ప్రభుత్వం జిఒ ఇవ్వాలన్నారు. ప్రీస్కూల్ పిల్లలకు రాష్ట్ర ప్రభుత్వం తల్లికి వందనం అమలు చేయాలని, ప్రీస్కూలు పిల్లలకు యూనిఫాం ఇవ్వాలని, మెనూ క్వాంటిటీ పెంచాలన్నారు. ఎఫ్ఆర్ఎస్‌ను రద్దు చేయాలని, అంగన్‌వాడీలకు అదనపు పనిభారం రద్దు చేసి ఆన్‌లైన్ వర్క్ తగ్గించాలన్నారు. అంగన్‌వాడీ లు ప్రభుత్వ ఉద్యోగులు అనే పదం తొలగించి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అమలు చేయాలని , రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం వేతనాలు పెంచాలన్నారు. అనంతరం 15మందితో నూతన ప్రాజెక్ట్ కమిటీని ఎన్నుకున్నారు. ప్రాజెక్ట్ కమిటీ అధ్యక్షురాలిగా వసుంధర, కార్యదర్శిగా చిట్టెం సునీత, కోశాధికారిగా లక్ష్మీ, ఉపాధ్యక్షురాలిగా జి.నాగమణి, సహాయకార్యదర్శిగా ఆదిలక్ష్మి, గౌరవ అధ్యక్షులుగా బత్తల రత్తయ్యలను ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయకార్యదర్శి అన్వర్‌బాషా, సిఐటియు అనంతసాగరం మండల అధ్యక్షుడు మీరామొహిద్దీన్, వెలుగు విఒఎ నాయకులు లక్ష్మి, వ్యవసాయ యార్మికసంఘం అనంతసాగరం మండల కార్యదర్శి వెంకటేష్, అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లు పాల్గొన్నారు.

## ప్రజలకు నాణ్యమైన మెరుగైన వైద్య సేవలు అందించాలి



**కోవూరు, నవంబం23 ప్రభాతవార్త :** కోవూరు ప్రజ లకు నాణ్యమైన మెరుగైన వైద్య సేవలు అందించేలా దేవాస్ వైద్య బృందం ప్రత్యేక దృష్టి పెట్టాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. కోవూరులోని నందలగుంట గ్రామ సమీపంలో నూ తనంగా ఏర్పాటు చేసిన దేవాస్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ఆదివారం ఆమె ప్రారంభించారు. మా ట్లాడుతూ జాతీయ రహదారి సమీపంలో ఇంత పెద్ద ఎత్తున వైద్య పరికరాలతో సూపర్ స్పె షాలిటీ ప్రారంభించడం పట్ల ఆస్పత్రి యాజమాన్యులైన డాక్టర్ శ్రీనివాసులు వారి కుటుంబ సభ్యులను ప్రత్యేకంగా ఆమె అభినందించారు. ఈ సందర్భంగా ఆమె ఆస్పత్రిలో ఉన్న వైద్య పరికరాలను నిశితంగా పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యేను ఆస్పత్రి యాజమాన్యం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## కందుకూరు కాలేజి పూర్వవిద్యార్థుల ఆత్మీయకలయిక



**కందుకూరు నవంబరు 23, ప్రభాతవార్త :** కందుకూరు టీఆర్ఆర్ ప్రభుత్వకళాశాలకు చెందిన 1982-85 బ్యాచ్ విద్యార్థులు ఆది వారం కందుకూరులో ఆత్మీయ సమావేశం ఏర్పాటుచేశారు. అమలనాధునివారిపాలెం పాఠశాల ఆవణలో పూర్వవిద్యార్థిని పి.శారదాదేవి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఆనాటి కాలేజి చైర్మన్ నేటి ఏరియా వైద్యశాల అభివృద్ధికమిటీ సభ్యులు గడ్డం మాలకొండయ్య, పూర్వవిద్యార్థి జి.వేణు గోపాల్ రావులు కేక్ కట్‌చేసి సమావేశాన్ని ప్రారంభించారు. ఇతర ప్రాంతాలలో వివిధ వృత్తుల్లో స్థిరపడిన పలువురు పూర్వవిద్యార్థులు హాజరయ్యారు. 40ఏళ్లతరువాత కలిసి జీవిత చరమాంకంలో విద్యాభ్యాసంలో నెలకొన్న గత స్మృతులను సహచరులుతో గుర్తుచేసుకున్నారు. ఒకరినొకరు పరిచయం చేసుకొన్నారు. విద్యాభ్యాసం అనంతర ఉద్యోగ నేపధ్యం, వైవాహిక జీవితం, కుటుంబ సభ్యుల వివరాలు, వారి ప్రస్తుత పొజిషన్ తదితర వివరాలను ఒకరినొకరు పంచుకున్నారు. ఉజ్వలజీవితాన్ని అనుభవించి సదరు ఉద్యోగాలనుంచి రిటైర్డ్ అవడం, తమ తమ పిల్లలు దేశవిదేశాల్లో మంచి హోదాల్లో ఉండడం సహచరులు చెప్పుండడంతో వారి ఆనం దానికి అవదుల్లేకుండా పోయాయి. అనంతరం 2026 ఫిబ్రవరిలో గెట్‌టుగెదర్ కార్యక్రమాన్ని నిర్వహి ంచాలని తీర్మానించారు. ఇందుకు అవసరమైన ఏర్పాట్లుకోసం గడ్డం మాలకొండయ్య, గోనుగుంట వేణు, ఎల్ నరసింగరావు, జె శ్రీను, అప్పల మధులతోటి యాక్షన్ కమిటీ ఏర్పాటైంది. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు రేవతి, జహీదాబేగం, శారద, విజయనిర్మల, కొచ్చర్ల వెంకటేశ్వర్లు, ఎల్ నరసింగరావు, రమణయ్య, అహ్మద్, అనుమల గోవర్ధన్‌రావు, ఖలీల్, దేసు శ్రీనివాసులు, జి.హనుమంతరావు, కొత్తూరి వెంకటేశ్వర్లు, కెవిప్రసాద్, అబ్దుల్ రహమన్, వెంకటేశ్వరరెడ్డి, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు. ఇందుకు సూత్రదారులైన శారదాదేవి, జి.వేణుగోపాలరావులను పలువురు ప్రశంసించారు.

## వివాహాలకు హాజరైన కందుకూరు ఎమ్మెల్యే



**కందుకూరు నవంబరు 23, ప్రభాతవార్త :** కందుకూరు పట్టణములో ఆదివారం ఎస్వీ ఎస్ కళ్యాణమండపంలో నూతన వధూ వ రులు వడ్డేవల్లి పవన్ కుమార్, ప్రియాంకల వివాహం జరిగింది. అదేవిధంగా జనార్దన స్వామి కళ్యాణమండపంలలో రాయపాటి సాయి సుమంత్ వివాహం జరిగింది. ఈ రెండు వివాహాలకు వేరు వేరు సమయాల్లో కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వం రావుహాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. పార్టీ నాయ కులు కంద్రా మా ల్యాద్రి పిడికిటి వెంకటేశ్వర్లు, ఉప్పుటూరి శ్రీనివాసరావు మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు..

## హనుమాన్ చాలీసా లో పాల్గొన్న ఎమ్మెల్యే



**కందుకూరు నవంబరు 23, ప్రభాతవార్త :** కందుకూరు పట్టణంలోని శ్రీ జనార్ధన స్వా మి ఆలయంలో ఆదివారం 108 హను మాన్ చాలీసా పారాయణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు తీర్ధ ప్రసాదాలు స్వామి వారి శేష వస్త్రాన్ని అందజేశారు. గురుస్వామి హనుమద్ ప్రసాద్ సింధూరం, అభిషేక గంధం, అభిషేక జ లాలు అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీరామ భక్త హనుమాన్ ఆశీస్సులు కందుకూరు నియోజకవర్గ ప్రజలకు ఉండాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం శ్రీ జనార్దన స్వామిని శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. మాలధారణ స్వాములు హనుమంతరావు స్వామి, గురు స్వామి గుడి ప్రసాద్ స్వామి, మురారిశెట్టి సుధీర్, చక్కా వెంకట కేశవరావు తదితర స్వాములు పాల్గొన్నారు.

## ప్రశాంతమ్మ జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం



**ఇందుకూరుపేట, నవంబర్ 23, ప్రభాతవార్త :** జగదేవిపేటలో కూకటి వెంకటేశ్వ ర్లురెడ్డి, కుదురు చంద్రారెడ్డి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మండల టీడీపీ అధ్యక్షులు పవన్ కుమార్‌రెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి రక్తదానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి తన సొంత నిధులతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తుందని తెలిపారు. ఆమె ఇలాంటి పుట్టిన రోజులు ఎన్నో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. కొండూరు సుధాకర్‌రెడ్డి, పొన్నెబోయిన చెంచు కిషోర్ యాదవ్, దాసరి విజయ్, మారుబోయిన జనార్ధన్ గౌడ్, బొల్లినేని హరినా యుడు, అవ్వరు ఏడుకొండలు, బీజేపీ నాయకులు కేతిరెడ్డి అవినాష్‌రెడ్డి, జనసేన నాయకులు గుండాల మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వానికి చిరునామా భగవాన్ శ్రీ సత్యసాయి బాబా



**నెల్లూరు, నవంబర్ 23, ప్రభాతవార్త-వైద్యం :** సర్వేజనా సుఖినోభవంతు అన్న సనాతన ధర్మాన్ని బాబా విశ్వ వ్యాప్తం చేశారుమానవ సేవే మాధవ సేవ అన్న నినాదాన్ని బాబా సార్థకం చేశారు. శత జయంతి సందర్భంగా భగవాన్ శ్రీ సత్యసాయి బాబా కి వేమిరెడ్డి దంపతుల పుష్పాంజలి భగవాన్ శ్రీ సత్యసాయి బోధనలు దేశ, విదేశాల్లోని లక్షలాది మందికి సన్మార్గం చూపాయన్నారు వేమిరెడ్డి దంపతులు. భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతిని పురస్కరించుకొని నెల్లూరు నగరం మాగుంట లేఔట్ లోని వారి నివాసంలో ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి బాబా వారి చిత్ర పటానికి పూలమాల వేసి పుష్పాంజలి అర్పించారు. ఈ సందర్భంగా వారు సత్యసాయి బాబా అందించిన ఉచిత విద్య, వైద్యం, నీటి సరఫరా వంటి కా ర్యక్రమాలు ఆయన సేవా ధృక్పదానికి ప్రతీకలుగా అభివర్ణించారు. సాటి మనిషి పట్ల ప్రేమ, దయ లాంటి బాబా ఆధ్యాత్మిక మానవీయ బోధనలు విశ్వ మానవాళికి స్ఫూర్తి దాయకం అన్నారు. బాబా శాంతి సందేశం దేశ, విదేశాలలోని కోట్ల మంది సత్యసాయి భక్తులకు మానవ సేవ చేసేందుకు ప్రేరణలా నిలిచిందన్నారు. బాబా చూపిన ఆధ్యాత్మిక మార్గం నేటి తరానికి మార్గదర్శకం కావాలని వారు ఆకాంక్షించారు. శ్రీ సత్యసాయి బాబా జయంతిని పురస్కరించుకుని ఆయన గౌరవార్థం భారత ప్రభుత్వం 100 రూపాయల విలువైన స్మారక నాణేన్ని శ్రీసత్యసాయి స్మారక తపాలా బిళ్లల్ని విడుదల చేయడంలో ప్రత్యేక చొరవ చూపిన ప్రధాని నరేంద్ర మోడి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గార్లకు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, తమ అభినందనలు అభినందనలు తెలియ చేశారు.

## పరిసరాల పరిశుభ్రతకు ప్రజలు సహకరించాలి




**కోవూరు, నవంబం23 ప్రభాతవార్త :** గ్రామాలు స్వచ్ఛ గ్రామాలుగా తయార య్యేం దుకు ప్రజలు పూరి స్థాయిలో సహకరించాలని ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీప్రసన్న పేర్కొన్నారు. కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం గ్రామంలో వైకేఆర్‌అండ్‌కే డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు చెత్తా చెదారాలను ఎక్కడంటే అక్కడ పడవేయకుండా పంచాయతీ ఏర్పాటు చేసిన చెత్త కుండీలను ఉపయోగించుకోవాలన్నారు. అనంతరం గ్రామంలో విద్యార్థులు క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం చేపట్టారు. అనంతరం విద్యార్థులతో కలిసి ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామ్‌ప్రసాద్, అధ్యాపకులు మధుసూదన్‌రావు, ఎన్ఎస్ఎస్ యూనిట్ అధికారి రామాంజనేయులు, అధ్యాపకులు ఉన్నారు.

## జాతీయ స్థాయి ఈత పోటీలకు శ్రీనివాసులు ఎంపిక



**కోవూరు, నవంబం23 ప్రభాతవార్త :** విజయవాడలో ఈ నెలలో జరిగిన రాష్ట్ర స్థాయి స్విమ్మింగ్ పోటీల్లో కోవూరులోని సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న ఎన్. శ్రీనివాసులు అత్యంత ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. విజయవాడలోని ఈడుపుగల్లు ప్రాంతంలో నిర్వహించిన గవర్నమెంట్ ఆఫ్ ఇండియా సివిల్ సర్వెంట్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్‌లో జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల సహచర ఉద్యోగులు ఆయనను ప్రత్యేకంగా అభినందించారు.

## ఇకనైనా మారండి.. మీ బతుకులు మార్చుకోండి

**కోవూరు, నవంబర్ 23 ప్రభాతవార్త** కోవూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్లుగా, అనుమానితులుగా, కేడీలుగా వివిధ కేసుల్లో నిందితులుగా ఉన్న వ్యక్తులకు ఆదివారం పోలీస్‌స్టేషన్ ప్రాంగణంలో కోవూరు ఎస్సై కె. ముత్యాలరావు, కౌన్సిలింగ్ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోవూరు స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్లుగా, అనుమానితులుగా వివిధ కేసుల్లో ఉన్న వారి కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇప్పటికైనా అటువంటి వారు పాత జీవితానికి స్వస్తి చెప్పి తమ తీరు మార్చుకుని సమాజంలో కలిసిపోవాలని ఈ సందర్భంగా ఆయన వారికి సూచించారు. ఇటువంటి వారు దౌర్జన్యాలకు, గొడవలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

## అంకమ్మ తల్లికి ప్రత్యేక పూజలు

**విడవలూరు, నవంబర్ 23 ప్రభాత వార్త :** గ్రామదేవతగా వెలసియున్న అంకమ్మ తల్లికి ఆదివారం విశేష పూజలు నిర్వహించారు. అమ్మవారికి ఉదయం అభిషేకాలు, కుంకుమ అర్చన చేశారు. అలాగే వివిధ రకాల అలంకరణ చేయడంతో భక్తులకు అమ్మవారు కామాక్షి దేవి రూపంలో దర్శనమిచ్చారు. అమ్మవారిని ఆలయ ప్రాంగణంలో పల్లకి సేవ భక్తిశ్రద్ధలతో భక్తులు చేసినారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకొనుటకు భక్తితో పొంగళ్ళు పొంగించి అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు.

## వైసీపీ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం



**వింజమూరు, నవంబర్ 23, ప్రభాతవార్త :** ఉదయగిరి నియోజకవర్గం శంఖవరం పంచాయతీలోని వెంకటాద్రిపాలెం గ్రామంలో మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయకూడదని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఉదయగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జి, సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి, యువనాయకులు మేకపాటి అబినవ్‌రెడ్డి ఆదేశాల ప్రకారం ఘనంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం జరిగింది. పంచాయతీ నాయ కులు లెక్కల సుధాకర్‌రెడ్డి, పొడమేకల అదేయ్య, నాగయ్య, వెంకటపతి, ఒర్సు యానాదయ్య, బత్తుల రామాంజనేయులు, గోసు సీనయ్య, వెంకటేశ్వర్లు, బోనంకొండయ్య తదితరులు పాల్గొని జయప్రదం చేశారు.

## అంగన్‌వాడీ కేంద్రానికి రక్షణ ఏది....?



**వలేటివారిపాలెం నవంబరు 23, ప్రభాతవార్త :** మండలంలోని చుండి అంగన్‌వాడీ కేంద్రం వసతులు లేమితో ఇబ్బంది పడుతుంది. ఈ కేంద్రంలో పూర్వప్రాథమిక విద్యార్థులు సుమారు15మంది ఉన్నారు. ఆటపాటలద్వారా విద్యా బోధన చేస్తున్నారు. అయితే ఈ కేంద్రానికి ప్రహరిగోడ లేదు. మరుగుదొడ్ల నిరుపయోగంగా ఉన్నాయి. వంటగదిలేదు. దీంతో కేంద్రం ఆవరణంతా అపరిశుభ్రతకు గురవుతుంది. కేంద్రం పక్కనే ఓవర్‌హెడ్ ట్యాంక్ ఉంది. అయినా వాటర్ రాకపోవడంతో మరుగుదొడ్ల వాడడం లేదు. మినరల్ వాటర్ కొనుగోలుతో కాలం గడుపుతున్నారు. బాత్‌రూములు తలుపులు ఊడిపోయాయి. అపరిశుభ్రతకు, కుక్కలకు నిలయంగా ఉందని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రహరిగోడ నిర్మించాలని పలువురు కోరుతున్నారు.

## ఘనంగా శ్రీ అంకాలమ్మ తల్లి 21వ వార్షికోత్సవం



**అనంతసాగరం ,నవంబరు23ప్రభాతవార్త:** మండల కేంద్రమైన అనంతసాగరంలోని గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ అంకాలమ్మతల్లి 21వ వార్షికోత్సవాన్ని ఆది వారం ఘనంగా నిర్వహించారు. వార్షి కోత్సవంలో భాగంగా 4వ రోజు ఉభయకర్తలుగా స్థానిక మెట్టు కూరు కుటుంబ సభ్యులు వ్యవ హ రించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వ హించి పొంగళ్ళు, నైవేధ్యాలు సమర్పించి మొక్కు లు తీర్చుకున్నారు. అనంతరం వచ్చిన భక్తులకు భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు సుజాతమ్మ, ఏఎస్‌పేట మండలాధ్యక్షురాలు పద్మజారెడ్డి, నాయకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కోటి సంతకాలసేకరణ లక్ష్యసాదనలో వైసీపీ ఇన్‌చార్జీ బుర్రా



**కందుకూరు నవంబరు 23, ప్రభాతవార్త :** మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు నిరసనగా చేపట్టిన కోటి సంతకాల సేకరణలో లక్ష్యం చేరనున్నట్లు కందుకూరు వైసీపీ ఇన్‌చార్జీ మాజీ ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యా దవ్ తెలిపారు. ఆదివారం స్దానిక వైస్సా ర్సీపీ పార్టీ కార్యాలయంలో ఈ విషయమై పట్టణ, మండలాల నాయకులు, కార్యకర్తలుతో సమావేశమ య్యారు. నియోజకవర్గంలో జరుగుతున్న కోటి సంతకాల సేకరణ కార్యక్రమాలను సమీక్షించి మండల పట్టణ నాయకులకు పలు సూ చనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెడికల్ కళాశాలలను ప్రైవేటు వ్యక్తులకు కూటమి ప్రభుత్వం దారాదత్తం చేయటాన్ని నిరసిస్తూ రాష్ట్ర స్థాయిలో జరుగుతున్న కోటి సంతకాల సేకరణ కార్యక్ర మంలో కందుకూరు నియోజకవర్గం లక్ష్యాన్ని చేరుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొంటున్న వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు అందరికీ అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా వైఎస్ఆర్సిపి రాష్ట్ర ఇంటెలెక్చువల్ కార్యద ర్శిగా ఎన్నికైన కాకర్ల రాజగోపాల్ ఇంచార్జి బుర్రా మధుసూదన్‌ను కలిసి ధన్యవాదాలు తెలియజేశారు . పదవులు పొందిన ప్రతి ఒక్కరు పార్టీ కోసం పనిచేయాలని బుర్రా విజ్ఞప్తిచేశారు కార్యక్రమంలో వలేటివా రిపాలెం మండల అధ్యక్షులు అనుమోలు లక్ష్మినరసింహంతోపాటు పలు మండల అధ్యక్షులు వైఎస్ ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పురాతన ఆలయాలకు కూటమి ప్రభుత్వంలో పూర్వ వైభవం



**నెల్లూరు, నవంబర్ 23, ప్రభాతవార్త-విద్య :** రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ నెల్లూరు రంగనాయకులపేటలోని శ్రీ వెంకటమ్మ పేరంటాలమ్మ ఆలయ పునర్నిర్మాణ పనులకు శ్రీకారంరాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి లతో కలిసి ఆలయంలో భూమి పూజ చేసిన రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ రూ. 1.15 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన మంత్రులు, ఎంపీనెల్లూరు సిటీ నియోజకవర్గంలో నాలుగు దేవాలయాల అభివృద్ధికి రూ.23.95 కోట్లు కేటాయించిన మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన మంత్రి నారాయణ నెల్లూరు రంగనాయకులపేటలో భక్తుల కొంగుబంగారమై విధాజిల్లుతున్న శ్రీ వెంకటమ్మ పేరంటాలమ్మ ఆలయ రూపురేఖలు మారనున్నాయని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు. ఆలయంలో రూ.1.15 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి , డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ , టీడీపీ నేతలు వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి , ఆనం రంగమయూర్ రెడ్డి లతో పాటు అధికారులు ప్రజాప్రతినిధులతో కలిసి మంత్రి నారాయణ భూమి పూజ చేశారు. శ్రీ వెంకటమ్మ పేరంటాలమ్మ ఆలయంలో మూడంతస్థుల రాజగోపురం, మహామండపం, అర్చక స్వామి నివాసం, కార్యాలయ నిర్మాణ పనులు చేపట్టనున్నారు. ముందుగా మంత్రులు డాక్టర్ పొంగూరు నారాయణ, ఆనం రామనా రాయణరెడ్డిలకు, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి ఆలయ మర్యాదలతో అర్చకులు, స్థానికులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పేరంటాళ్ళమ్మను దర్శించి మంత్రులు, ఎంపీ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ** నెల్లూరు నగరం రంగనాయకుల పేటలోని శ్రీ వెంకటమ్మ పేరంటాళ్ళమ్మ ఆలయం అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. కామన్ గుడ్ ఫండ్స్ ద్వారా ఆలయ అభివృద్ధి కోసం కోసం రూ.1.15 కోట్ల రూపాయలు కేటాయించిన దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ నిధులతో మూడంతస్థుల రాజగోపురం, మహామండపం, అర్చక స్వామి నివాసం, కార్యాలయ నిర్మాణాలకు శంకుస్థాపన చేయటం జరిగిందన్నారు. 300 సంవత్సరాల పూర్వం ఉదయగిరి నవాబులు ఈ ఆలయాన్ని నిర్మించినట్టు చారిత్రక ఆధారాలు ఉన్నాయని తెలిపారు. వైద్యురాలిగా ప్రసిద్ధిగాంచి దేవతగా కొలవబడుతున్న పేరంటాళ్ళమ్మ తల్లికి మహిమాన్విత శక్తులున్నాయని భక్తుల ప్రఘాడ విశ్వాసం అని చెప్పారు. ఉదయగిరి నవాబుకి రాచకురుపు నయం చేసిన దేవతగా పూజింప పడ్డారన్నారు. ఈ ఆలయంలో అమ్మవారిని దర్శించి మొక్కుకొంటే ఎలాంటి జబ్బయినా చిటికెలోనయం అయిపో తుందన్నది అందరి నమ్మకం అని మంత్రి తెలిపారు. ప్రాముఖ్యత ఉన్న ఈ ఆలయ అభివృద్ధి పనుల్లో మే ము కూడా భాగస్వాములం కావడం మా అదృష్టంగా భావిస్తున్నామన్నారు. సిటీ నియోజకవర్గంలో నాలుగు దేవాలయాల్లో అభివృద్ధి పనులకు రూ.23.95 కోట్లు కేటాయించిన మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

**అనంతరం రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ** శ్రీ వెంకటమ్మ పేరంటాళ్ళమ్మ ఆలయం పురాతనమైనదన్నారు. మహిళలు ఎక్కువ సంఖ్యలో ఈ ఆలయానికి వస్తుంటారని తెలిపారు. ఈ ఆలయం వెనుక భాగంలోనే తాను నివాసం ఉంటానన్నారు. మహిళా భక్తుల సంఖ్య రోజు రోజుకూ పెరుగుతుండటంతో అభివృద్ధి చేయాలని నిర్ణయించామని తెలిపారు. తొమ్మిది నెలల్లో పనులు పూర్తి చేస్తామని మాటిచ్చారు. దేవదాయశాఖ ప్రక్షాళన బాధ్యతను ముఖ్యమంత్రి చంద్రబాబు అప్పగిం చారన్నారు. ఈప్రాంతంలో రామాలయ పునర్నిర్మాణ పనులకు త్వరలో శ్రీకారం చుడతామని తెలిపారు. రంగనాయకులపేటలో సత్రం స్థలం ఆక్రమణకు గురైందన్నారు. అన్యాక్రాంతమైన ఆ స్థలాన్ని స్వాధీనం చేసుకొని పార్కు రోడ్డుకు కేటాయిస్తున్నామని స్పష్టం చేశారు. అన్ని ఆలయాలను ప్రక్షాళన చేసి పునర్నిర్మిస్తామన్నారు. నెల్లూరు నగరానికి అందరి సహకారంతో ఆధ్యాత్మిక శోభ తెస్తామని చెప్పారు. దేవాదాయశాఖ అందరి ఆలోచనలకు అనుగుణంగా పనిచేస్తుందన్నారు.

**ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ** రాష్ట్రంలో ఆలయాల అభివృద్ధిపై మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారన్నారు. పురాతన ఆలయాల పునర్నిర్మాణానికి శ్రీకారం చుడుతున్నారని తెలిపారు. 5 వేల పై చిలుకు గుడులకు ధూపదీప నైవేద్యాల కోసం పదివేల రూపాయలు సీఎం చంద్రబాబు కేటాయించారన్నారు. సంక్షేమం, అభివృద్ధికి సమపాళ్లలో సీఎం ప్రాధాన్యత ఇస్తున్నారని చెప్పారు. మంత్రి నారాయణ అభివృద్ధికి మరో పేరుగా నిలిచారన్నారు. నెల్లూరుకు ఇద్దరు సమర్థవంతమైన మంత్రులు ఉండటం మన అదృష్టం అని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కొనియాడారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ నందన్ తో పాటు టిడిపి ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## నేడు డయల్ యువర్ ఏపీఎస్పీడీసీఎల్ సీఎండీ



**నెల్లూరు, నవంబర్ 23, ప్రభాతవార్త -వైద్యం** విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 24వ తేదీ ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 12గంటలవరకు డయల్ యువర్ ఏపీఎస్పీడీసీఎల్ సీఎండీ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆ సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ శివ శంకర్ లోతేటి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతి సోమవారం నిర్వహించే డయల్ యువర్ సీఎండీ కార్యక్రమం ద్వారా నెల్లూరు జిల్లా నుంచి వినియోగదారులు మొబైల్ నంబర్ 8977716661కు కాల్‌చేసి తమ విద్యుత్ సమస్యలను సీఎండీదృష్టికి తీసుకురావచ్చని తెలిపారు. ఈ సదవకాశాన్ని విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## టిడిపి అనుసంధాన కమిటీలు ఏర్పాటు

**ముత్తుకూరు, నవంబర్ 23, ప్రభాతవార్త :** సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మండల టిడిపి అధ్యక్షులు నీలం మల్లికార్జున యాదవ్ ఆధ్వ ర్యంలో టిడిపి అనుసంధాన కమిటీలు ఏర్పా టు చేసారు. ఆదివారం ముత్తుకూ రు లోని టిడిపి కార్యాలయంలో మండల కమిటీలు ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు నీలం మల్లికార్జున యాదవ్ మాట్లాడుతూ సర్వేపల్లి నియోజకవర్గం అభివృద్ధికి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని అటువంటి మా నాయకుడు పై మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి అసత్య ఆరోపణలు చేయడం తగదని అన్నారు. పార్టీ కోసం కష్టపడిన వారిని గుర్తించి అండగా ఉంటారని కొనియాడారు. ఎమ్మెల్యేతో పాటు తాము కూడా కలిసి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తామనిహామీఇచ్చారు. ఉపాధ్యక్షుడుగా వావిల జనార్ధన్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు గుండాల వెంకట రమణ య్య, కోట చంద్రశేఖర్ రెడ్డి, సెక్రటరీలు మేరిగ శివయ్య, ఇనమాల మురళి, పసుపులేటి లక్ష్మి ప్రసాద్, ట్రెజరర్ దువ్వూరు అనిల్ రెడ్డిలను నియమించారు. అదే విధంగా ఎస్సి అనుబంధ విభాగంలో అధ్యక్షులుగా నన్నం దీనయ్య, ఉపాధ్యక్షులుగా ధారా యాదగిరి, పట్టపు శోభన్, జనరల్ సెక్రటరీగా కల్తూరు రవి, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా రాంబాబు, దారా చిన్న నర్సింహ, సెక్రటరీలు పేరం ప్రకాష్, బల్లెం సుజన్ కుమార్, తాటిపర్తి సుబ్రమణ్యంలను నియమించారు. నియమితులైన వారి ఎంపిక పట్ల మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మాచిరెడ్డి శ్రీధర్ రెడ్డి, తెలుగు యువత మండల అధ్యక్షులు రాగాల శివకృష్ణ, నడవడి ముత్యం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సీ సెల్ మండల కమిటీని సన్మానించిన ఐటి విభాగ అధ్యక్షులు తిరుమల శెట్టి సతీష్ నాయుడు

**ముత్తుకూరు, నవంబర్ 23, ప్రభాతవార్త :** ఎస్సీ సెల్ మండల కమిటీ అధ్యక్షుడుగా ఎన్నికైన నన్న ం దీనయ్యను, కార్యదర్శి పసుపులేటి లక్ష్మి ప్రసా ద్‌ను మండల ఐటి విభాగ అధ్యక్షులు తిరుమల శెట్టి సతీష్ నాయుడు శాలువ కప్పి సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవి రావడం పట్ల మరింత బాధ్య త పెరిగిందని పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. వీరి ఎంపిక పట్ల మండల ఐటి విభాగ అధ్యక్షులు తిరుమల శెట్టి సతీష్ నాయుడు శుభాకాంక్షలు తెలిపారు.



## పొదలకూరు మండలం టీడీపీ ట్రేడర్ సెల్ కమిటీ ఎన్నిక

**పొదలకూరు, నవంబర్ 23, ప్రభాతవార్త :** పొదలకూరు మండల టిడిపి ప్రటేడర్ సెల్ కమిటీ నియమించారు. ప్రెసిడెంట్‌గా గుట్టం మీరామధు, వైస్ ప్రెసిడెంట్‌గా తన్నీరు సురేష్ బాబు, వైస్ ప్రెసిడెంట్‌గా అనిశెట్టి వీరేంద్ర బాబు, జనరల్ సెక్రటరీగా పెసల బ్రహ్మయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీగా పిన్నేల చిన్న, ఆర్గనైజింగ్ సెక్రటరీగా కాకుమాని సతీష్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా పైడా కామేష్, సెక్రటరీగా కొంజెటి శ్రీనివాస రావు, సెక్రటరీగా అవ్వా సాయికృష్ణలను ఎంపిక చేసారు. పొదలకూరు మండల వాణిజ్య సంఘంకు ఎన్నికైన కమిటీ సభ్యులు అందరికి మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు పలువురు హర్షం వ్యక్తం చేసి శుభాకాంక్షలు తెలిపారు.

## పొదలకూరు తాలూకా ఎన్జీజీవో ఎన్నికలు ఏకగ్రీవం

**పొదలకూరు, నవంబర్ 23, ప్రభాత వార్త :** ఏపీ ఎన్జీజీవో అసోసియేషన్ పొదలకూరు తాలూకా ఎన్నికలు ఏకగ్రీవం అయ్యాయి. పొదలకూరు ఇరిగేషన్ కార్యాలయం ఆవరణంలో ఆదివారం జరిగిన నామినేషన్ ప్రక్రి యలో 11 పోస్టులకు గాను ఒక్కో పోస్టుకు ఒక్కరి చొప్పున 11 మంది మాత్రమే నామినేషన్లు వేయడంతో ఎన్నికలు ఏకగ్రీవమైనట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. ఎన్నికల అధికారిగా రాపూరు తాలూకా అధ్యక్షుడు తోట మల్లిఖార్జున రావు, సహాయ ఎన్నికల అధికారిగా నల్లగండ్ల మధు, ఎన్నికల పరిశీలకులుగా ఈదూరు విజయ్ కుమార్ వ్యవహరించారు. పొదలకూరు తాలూకా ఎన్జీజీవో అధ్యక్షులుగా కె శ్రీనివాసులు,సహాధ్యక్షులుగా కె వాసుదేవ రావు, ఉపాధ్య క్షులుగా షేక్ షాన్ వాజ్, బిరాజమోహన్, యం వెంగయ్యలు ఎంపికయ్యారు. కార్యదర్శిగా నేలపాటి చిరంజీవులు, సంయుక్త కార్యదర్సులుగా ఏ రవీంద్ర బాబు, ఎస్ వినోద్ కుమార్, జె మాధవ రావు, మహిళా సంయుక్త కార్య దర్శిగా యం. రాధా కుమారి, కోశాధికారిగా కె. కామాక్షిలు ఏకగ్రీ వమ య్యారు. నూతన కార్యవర్గం చేత ఎన్నికల అధికారులు ప్రమాణ స్వీకారం చేయించి అభినందనలు తెలి యజేశారు.



## మత్స్యకారులు సేన్యార్ తుఫాన్ పట్ల అప్రమత్తంగా ఉండాలి

**తోటపల్లి గూడూరు, నవంబర్ 23, ప్రభాతవార్త:** అండమాన్ సముద్రంపై ఏర్పడిన సేన్యార్ తుఫాన్ వేగంగా బలపడుతోందని, ఈ నెల 26వ తేదీ నుంచి డిసెంబర్ 2 వరకు ప్రళయ సూచనలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరించిందని ఏడి చాంద్ బాషా తెలిపారు. తమిళనాడు - చెన్నై నుంచి ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు–కాకినాడ తీర వరకు, అలాగే ఒడిశా - బెంగాల్ -బంగ్లాదేశ్ తీర ప్రాంతాల్లో తుఫాన్ ఎక్కడైనా తాకే అవకాశం ఉన్నందున అందరూ అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. టి.పి గూడూరు మండలంలోని కోడూరు పంచాయతీ మత్స్యకార గ్రామాలైన ముత్యాలపాలెం, వెంకటేశ్వరపాలెం, నడిమపాలెం, పాతపాలెం, రవీంద్రపాలెం, ఈదూరుపాలెం, వెంకన్నపాలెం గ్రామాలకు ప్రత్యేక హెచ్చరికలు జారీ చేసినట్లు తెలిపారు. మత్స్యకారులు ఈ సమయంలో సముద్రంలోకి వెళ్లకూడదని, రైతులు తమ నారుమడులు, నాట్లను రక్షించుకునే చర్యలు తప్పనిసరిగా తీసుకోవాలని ఏడి చాంద్ బాషా సూచించారు.



## సత్య సాయి శత జయంతి స్ఫూర్తితో సాలిపేటలో అన్నదాన

### – భజనల మహోత్సవం

**తోటపల్లి గూడూరు, నవంబర్ 23, ప్రభాతవార్త :** మండలంలో సాలిపేట సెంటర్: సత్య సాయిబాబా శతజయంతి ఉత్సవాల సందర్భంగా, వారి సేవా తత్వానికి ప్రతిబింబంగా ఈదూరు గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయులు సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు, భజనలు ఘనంగా నిర్వహిం చారు. పుట్టినరోజు సందర్భంగా జరిగిన ఈ కార్య క్రమంలో స్థానిక భక్తులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని సేవాస్ఫూర్తి, సాయి తత్వాన్ని స్మరించుకున్నారు. పేదలు, వృద్ధులు, భక్తులకు రుచికరమైన భోజనాన్ని ఏర్పాటు చేసి సేవా చైతన్యాన్ని ప్రతిఫలింపజేశారు. భజన కార్యక్రమాలు సాయి గానాలు, నామసంకీర్తనలతో ఈదూరు సాలిపేట సెంటర్ భక్తిరసమయం అయింది.

**– సుధాకర్ రెడ్డి సేవాస్ఫూర్తి:** సాయి బాబా చూపిన మార్గంలో సేవ చేయడం తమకు అదృష్టమని సుధాకర్ రెడ్డి తెలిపారు. ప్రతి సంవత్సరం ఇటువంటి కార్యక్రమాలు కొనసాగిస్తామని చెప్పారు. స్థానిక భక్తులు మాట్లాడుతూ సాయి బాబా ఆశయాలను గ్రామ స్థాయిలో విస్తరింపజేస్తున్న సుధాకర్ రెడ్డి సేవలు ఆదర్శనీయం అని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమం ద్వారా సత్య సాయిబాబా ప్రేమ, సేవా సందేశాలు మరింతగా ప్రజల్లో వ్యాప్తి చెందాయి.



## అయ్యప్ప స్వాములకు 39వ రోజు బిక్ష దాతగా తుమ్మలపల్లి మధుసూధన్ రావు

**రాపూరు,నవంబరు23ప్రభాతవార్త :** మండల కేంద్రమైన రాపూరులోని శ్రీశ్రీ మహా విష్ణువు, శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి వారి ఆలయంలో మండల కాల అన్నదాన కార్యక్రమలో బాగంగా 39 వ రోజైన ఆదివారం స్వాములకు అన్నదా తలుగా రాపూరు మాజీ సర్పంచ్ తుమ్మల పల్లి శ్రీదేవి, మదుసూధన్ రావులు వ్యవ హరించారు. అయ్యప్ప స్వామి, గోవింద స్వామి, శివ స్వామి మాలాధరణ చేసిన స్వాములకు, మద్యాహ్న బిక్ష నిర్వహిం చారు.కార్తీక మాసం సందర్బంగా ఉదయం గణపతి హోమం,మద్యాహ్నం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారికి పూజలు నిర్వహించారు. ఈ బిక్ష కార్యక్రమానికి ఉభయకర్తలుగా రాపూరు మాజీ సర్పంచ్ తుమ్మలపల్లి శ్రీదేవి, మధుసూధన్ రావులు వ్యవహరించారు. పలువురు అయ్యప్ప,గోవింద, శివ స్వాములు, భక్తులు తదితరులు స్వామి వారి భిక్ష స్వీకరించారు.స్వాములకు భిక్ష దాతలకు ఆలయ అర్చక స్వామి రాము మిశ్ర స్వామి వారి తీర్థ ప్రసాదాలను, వేదమంత్రాలతో ఆశీర్వచనాలు అందజేశారు.



## ఎమ్మెల్యే ఆదేశాలతో జంగిల్ క్లియరెన్స్ పనులను పర్యవేక్షించిన మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి

**వింజమూరు, నవంబర్ 23, ప్రభాతవార్త :** ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆదేశాలతో వింజమూరు పట్టణంలోని బంగ్లా సెంటర్ నుండి ఇరిగేషన్ కార్యాలయం వరకు ఇరిగేషన్ స్థలంలో నిండి ఉన్న కరతుమ్మ చెట్లను ఆదివారం జేసీబీ సహాయంతో తొలగించారు. జరుగుతున్న పనుల ను మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి పర్యవేక్షించారు. ఇరిగేషన్, రెవెన్యూ, అగ్రికల్చర్, కార్యా లయాలకు ఎదురుగా జంగిల్ క్లియరెన్స్‌తో నిండి పోయి ఉండడంతో అక్కడ వ్యర్ధాలు వేస్తున్నారు. దీంతో చెడువాసన వెదజల్లుతూ అధికారులకు, ప్రజలకు ఇబ్బందిగా మారింది. అంతే కాకుండా అక్కడ అన్న క్యాంటీన్ కూడా ఏర్పాటు చేయడంతో ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేందుకు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఇక్కడ ఉన్న చెట్లను తొలగించాలని ఆదేశాలు ఇచ్చారు. ఆదేశాల మేరకు చెట్లను తొలగించారు. ఈ ప్రాంగణంలో పార్కును ఏర్పాటు చేసి, ఆహ్లాదకరమైన వాతావరణం అందించడంతో పాటు ఈ ప్రాంతాన్ని సుందరంగా రూపు దిద్దేందుకు ఎమ్మెల్యే కృషి చేస్తున్నారు. అందులో భాగంగా జంగిల్ క్లియరెన్స్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో సంజీవరాయుడు, ఏగినేని శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.



## పులి యర్రయ్య మృతికి ఎమ్మెల్యే నివాళి

**దగదర్తి, నవంబర్ 23, ప్రభాతవార్త :** దగదర్తి మండలం చవటపుత్తేడు గ్రామ సర్పంచ్ పులి శీనయ్య తండ్రి పులి యర్రయ్య శనివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న కావలి ఎమ్మెల్యే శ్రీకావ్య కృష్ణారెడ్డి ఆదివారం చవట పుత్తేడు గ్రామానికి చేరుకుని యర్రయ్య పార్థివ దేహాన్ని దర్శించి పూలమాల వేసి నివాళు లర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామ ర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట దగదర్తి మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు వారితోపాటు నివాళులర్పించారు.



## బూదవాడ సమీపంలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం

**మర్రిపాడు ,నవంబరు23ప్రభాతవార్త:** మండల కేంద్రమైన మర్రిపాడు నేషనల్ హైవే 565పై బూదవాడ గ్రామ సమీపంలో జరిగిన హిట్ అండ్ రన్ రోడ్డు ప్రమాదంలో ఆదివారం గుర్తుతెలియని వ్యక్తి (35)మృతిచెందాడు.మర్రిపాడు పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన ఈ ఘటనలో గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడిన వ్యక్తిని 108 అంబులెన్స్‌లో ఉదయగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతు మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. ప్రమాద స్థలంలో మృతుడివద్ద ఎలాంటి వ్యక్తిగత వస్తువులు లేకపోవడంతో పోలీసులు ఆయన్ను గుర్తించేందుకు ప్రజల సహాయం కోరారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## రైలు క్రింద పడి వ్యక్తి మృతి

**బిట్రగుంట నవంబర్ 23 ప్రభాతవార్త:** కావలి జి ఆర్ పి పోలీస్ స్టేషన్ పరిధిలో కొడవలూరు రైల్వే స్టేషన్ వద్ద దిగువ లైన్ లో కే ఏం నెంబర్ 185/1618 పోస్టుల మధ్య సుమారు 20 నుంచి 25 సంవత్సరాలు వయస్సు కలిగిన మగ వ్యక్తి రైలు క్రింద పడి మరణించడం జరిగిందని రైల్వే పోలీస్ లు తెలిపారు. మృతి చెందిన వ్యక్తి ఆరంజ్ కలర్ హాఫ్ హ్యాండ్ షర్ట్, బ్లూ కలర్ కట్ బనియన్, బ్లూ కలర్ షార్ట్ ధరించి ఉన్నాడని,. సదరు వ్యక్తి గురించి ఆచూకీ తెలిసినవారు కావలి జి ఆర్ పి పోలీసులను సంప్రదించాలని. కావలి ఎస్ ఐ.వెంకట్రావుతెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు అయన పేర్కొన్నారు.

## గంగమ్మకు ప్రత్యేక పూజలు

**బిట్రగుంట నవంబర్ 23 ప్రభాతవార్త:** బోగోలు మేజర్ పంచాయతీ లోని గంగతిప్ప పైన వెలసిఉన్న గంగమ్మ గుడిని ఆదివారం బోగోలు రాజావీధిలోని సాయిమందిర సేవకులు సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక ప్రసాదాలు తయారుచేసి పూజలు అనంతరం పంపిణి చేశారు



## ఎన్ఎంఎంఎస్ నమూనా పరీక్షలలో విజేతలకు బహుమతులు ప్రధానం

**కావలి, నవంబర్ 23, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలోని పేద విద్యార్థులలో ప్రతిభావంతులను ప్రోత్సహించుట కు నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్ షిప్(ఎన్ఎంఎంఎస్) ప్రవేశ పెట్టిన సందర్భముగా డిసెంబర్ 7వ తేదిన జాతీయ స్థాయిలో ప్రభుత్వపాఠ శాలల లోని 8వ తరగతి విద్యార్థులకు జరుగబోవు ఎన్ఎంఎంఎస్ పరీక్షలు నేపథ్యంలో రత్నమ్మ ఫౌండేషన్ అధ్యక్షులు ఎం.వి ప్రసాద్ రావు ఆధ్వర్యంలో వారి సతీమణి రత్నమ్మ పేరు మీద జిల్లా స్థాయిలో కావలి లో నమూనా పరీక్షలను నిర్వహించడం జరిగింది. విజేతలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన కావలి డిఎస్పి పి.శ్రీధర్ చేతులమీదుగా ఆదివారం బహుమతులు ప్రధానంజరిగింది. మొదటి ప్రైజ్ జోష్న,రెండవ ప్రైజ్ నాగచైతన్య, మూడవ ప్రైజ్ ఆదిత్య శేఖర్,నాల్గవ ప్రైజ్ సమీర్ ,కన్సలేషన్ ప్రైజ్ 6మందికి అందించడం జరిగింది. ఈ.సందర్భంగా ప్రసాదరావు మాట్లాడారు కేంద్ర ప్రభుత్వం డిసెంబర్ నెలలో జాతీయ స్థాయిలో నిర్వహించే ఎన్ఎంఎంఎస్ పరీక్షలలో ఉత్తమ ర్యాంకులు సాధించిన వారికి కేంద్ర ప్రభుత్వం 9వ తరగతి నుండి సీనియర్ ఇంటర్ వరకు 4సంవత్సరములు నెలకు12 వేల రూపాయలు చొప్పున 48వేల రూపాయలు వారి బ్యాంకు ఖాతాలో జమచేయడం జరుగుతుందని తెలియజేశారు.ఈ అవకాశాన్ని 8వ తరగతి విద్యార్థులు ఉపయోగించుకోవాలని కోరడం జరిగింది.అనంతరం స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షులు షేక్.బాష మాట్లాడారు ప్రసాద్ రావు విద్యార్థులలో సృజనాత్మక శక్తి,మేధాశక్తి ని పెంపొందించుటకు పేద విద్యార్థులకు ఉపయోగపడే ఎన్నో కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో విశ్వశాంతి రమణయ్య,మీకోసం సేవా సంస్థ రాయపాటి దిలీప్ కుమార్,హ్యాపీ సేవా సంస్థ సయ్యద్ ఘని బాష,లోకసత్త మాలకొండ రెడ్డి, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు అజిత్ బాబు,బాబ్జి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## ఎమ్మెస్సార్ డిగ్రీ కళాశాల నందు మెగా జాబ్ మేళా

**కావలి, నవంబర్ 23, ప్రభాతవార్త:** కావలి పట్టణంలోని ఎమ్మెస్సార్ డిగ్రీ కళాశాల నందు ఈనెల 25వ తేదీ మంగళవారం ఉదయం తొమ్మిది గంటల నుండి మెగా జాబ్ మేళా ను నిర్వహిస్తున్నట్లు కళాశాల కెరెస్పాండెంట్ గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు.ఈ జాబ్ మేళా నందు మొత్తం 17 కంపెనీలు పాల్గొనడం జరుగుతుందని తెలియజేశారు.ఖాళీ ఉన్న పోస్టుల సంఖ్య 830 అని అర్హతలు ఎస్.ఎస్.సి (10వ తరగతి), ఐటీఐ,ఇంటర్మీడియట్, ఏదైనా డిగ్రీ, డిప్లొమా,బీ.టెక్, బీ. ఫార్మసీ మరియు పీజీ అని తెలియజేశారు.వయస్సు పరిమితి 18 సంవత్సరాలు నుండి 30 సంవత్సరాలు వరకు ఉండవలెనని తెలియజేశారు.వేతన శ్రేణి కనీసం 12 వేల రూపాయల నుండి గరిష్ఠంగా 25వేల రూపాయలను ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు.అభ్యర్థి విద్యార్హతలు మరియు అనుభవాన్ని బట్టి ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేశారు. కొన్ని కంపెనీలలో ఉచిత భోజనం మరియు వసతి సౌకర్యం కల్పించడం జరుగుతుందని తెలియజేశారు.నెల్లూరు, నాయుడుపేట,ముత్తుకూరు సెజ్,శ్రీ సిటీ సెజ్(టాడా),హైదరాబాద్ మరియు బెంగుళూరు పరిసర ప్రాంతాలలో పని చేయవలసి వస్తుందని తెలియజేశారు.ఈ సదవకాశాన్ని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగపరుచుకోవాలని కోరారు.

## ఎన్.ఎస్.ఎస్. స్పెషల్ క్యాంప్ లో సామాజిక,ఆర్థికపర మైన సర్వే

**కావలి, నవంబర్ 23, ప్రభాతవార్త:** కావలి పట్టణంలోని జవహర్ భారతి డిగ్రీ కళాశాల కు చెందిన రెండు ఎన్.ఎస్.ఎస్. యూనిట్ల ఆధ్వర్యంలో జరుగుతున్న స్పెషల్ క్యాంపు లో భాగంగా అయిదవ రోజు కావలి శివారు లోని పెంకుల ఫ్యాక్టరీ వద్ద గిరిజన కాలనీ లో, కావలి చెరువు దగ్గరలోని ఎస్టీ కాలనీ లో జాతీయ సేవా పథకం వాలంటీర్లు ఇంటింటికి తిరిగి ప్రశ్నావళి ద్వారా సామాజిక ఆర్థికపరమైన సర్వేని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సి పాల్ డాక్టర్ పి. సుబ్రహ్మణ్యం నాయుడు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు ఇలాంటి సామాజిక,ఆర్థికపరమైన సర్వేలు నిర్వహించడం వలన అక్కడ నివసించే వారి జీవన విధానము, జీవన ప్రమాణ స్థాయి,వారికి అవసరమైన సదుపాయాలు మొదలైనవి మనకు తేటతెల్లంగా తెలుస్తాయని తెలియజేశారు. తద్వారా సంబంధిత అధికారులకు తగు సూచనలు,సలహాలు ఇచ్చి వారి సమస్యలకు తగిన పరిష్కారాన్ని చూపించవచ్చు అని తెలియజేశారు.వాలంటీర్లు సర్వే నిర్వహించుటకు ఒక చక్కటి ప్రేరణను,ఉత్సాహాన్ని కలిగించడం జరిగింది.ఈ కార్యక్రమం కళాశాల ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ లు పి. నాగేశ్వరరావు,ఎస్.కె.అయూబ్ అహ్మద్ నిర్వహణలో జరిగింది.ఈ కార్యక్రమంలో జవహర్ భారతి కామర్స్ అధ్యాపకులు డాక్టర్ సిహెచ్. సుబ్బరాయుడు, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ పి.ప్రసాద్ రెడ్డి, జాతీయ సేవా పథకం వాలంటీర్లు పాల్గొని సోషియో ఎకనామిక్ సర్వేని ఘనంగా నిర్వహించడం జరిగింది.



## సత్య సాయి బాబా జన్మదిన వేడుకలు

**కొడవలూరు, నవంబర్ 23 ప్రభాత వార్త:** స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో శ్రీ భగవాన్ సత్యసాయి బాబా 100వ పుట్టిన రోజు వేడుకలు తహశీల్దార్ కె. స్ఫూర్తిరెడ్డి ఆధ్వర్యంలో డిప్యూటీ తహశీల్దార్ సారంగ పాణి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1926 నవంబర్ 23న ఆంధ్రప్రదేశ్ పుట్టపర్తి గ్రామంలో జన్మించారు. ఆయిన 1944లో భక్తుల కోసం ఒక పాత మందిరాన్ని ఏర్పంచి ఆ తర్వాత 1950లో సత్య సాయి ఆశ్రమాన్ని పూర్తి చేసి ప్రపంచ వ్యాప్తంగా భక్తులను ఆకర్షించారు. 1954లో పుట్టపర్తి గ్రామంలో ఉచిత హాస్పిటల్ ని కూడా స్థాపించడం జరిగిందన్నారు. అనంతరం సత్య సాయి బాబా చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు యు. సురేష్, ఏడుకొండలు, ఎస్ కే బాబు, వీఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలకు అన్యాయం చేస్తున్న కూటమి ప్రభుత్వం

**కొడవలూరు, నవంబర్ 23 ప్రభాతవార్త:** మండలంలోని వెంకన్న పురం గ్రామంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి ఆదేశాలతో మాజీ డీసీఎంఎస్ చైర్మన్ వీరి చలపతిరావు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వై.యస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో రాష్ట్రానికి 17 మెడికల్ కాలేజీలు ఆమోదించబడ్డాయని, వాటిలో వైసీపీ ప్రభు త్వంలో 7మెడికల్ కాలేజీలు పూర్తిగా నిర్మాణం కావడం జరిగింది.కూటమి ప్రభుత్వం ఇప్పుడు వాటిన న్నింటినీ ప్రైవేటీకరణ చర్యలకు దారితీస్తూ పేద ప్రజలకు తీవ్రమైన అన్యాయం చేస్తోందని విమర్శిం చారు .ఈ ప్రైవేటీకరణ వల్ల పేద విద్యార్థులకు అందాల్సిన మెడికల్ సీట్లు దక్కకపోవడం, అలాగే సామాన్య ప్రజలకు మెరుగైన వైద్యం అందకపోవడం వంటి అనేక సమస్యలు తలెత్తుతాయని దీనికి వ్యతిరేకంగా అంద రూ ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం ప్రజల స్వచ్ఛందంగా కోటి సంతకాల కార్యక్ర మంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు, కొండూరు అనిల్ బాబు, ఎంపీపీ గాలి జ్యోతి, కోవూరు నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు అనపల్లి ఉదయభాస్కర్, పెమ్మారెడ్డి పాలెంసర్పంచ్ నవీన్, పెంచలయ్య, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యువత తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన కావలి ఎమ్మెల్యే

**కావలి, నవంబర్ 23, ప్రభాతవార్త :** కావలి మండలం ఆముదాలదిన్నెటీడీపీ సీనియర్ నేత ఉప్పాల శ్రీనివాసులు గౌడ్, గీతల కుమారుడు విష్ణు చైతన్య వివాహం కావలి ఆర్ఎస్ఆర్ కళ్యాణ మండపం నందు అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈవివాహ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి కృష్ణారెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది.నూతన వధూవరుల దాంపత్య జీవితం సుఖశాంతులతో సాగాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.వివాహ వేడుకలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు,టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారు.



## ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న పీఎంపీ అధ్యక్షులు శాఖవరపు వేణుగోపాల్

**నెల్లూరు, నవంబర్ 23, ప్రభాతవార్త – వైద్యం :** జాతీయ సాంస్కృతిక ఉత్సవాలు 2025లో భాగంగా కోహెన్స్ సౌజన్యంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత, సంస్కృతి సమితి, ఎన్టీఆర్ జిల్లా యంత్రాంగం సహకారంతో మల్లెతీగ సాహిత్య సేవా సంస్థ నిర్వహణ సారథ్యంలో ఆదివారం విజయవాడ తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రం నందు జరిగిన కవులు, రచయితలు, కళాకారులు, సమాజ సేవకు ఆత్మీయ సమ్మేళనంలో నెల్లూరు జిల్లాలో రక్తదాన శిబిరాలు, ఉచిత వైద్య శిబిరాలు, కుటుంబ, ఆరోగ్య సంక్షేమ కార్యక్రమాలు, సీజనల్ వ్యాధులపై అవగాహన సదస్సులు, ర్యాలీలు నిర్వహించడంలో ముందుంటున్నది పీఎంపీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షులు శాఖవరపు వేణుగోపాల్‌ను ట్రిపుల్ గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ గ్రహీత గజల్ మాస్ట్రో డాక్టర్ గజల్ శ్రీనివాస్ చేతల మీదుగా ప్రశంసా పత్రం, మెమొంటో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సన్మానం అందుకున్న వేణుగోపాల్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మన భాషను గౌరవించాలని, మాతృభాషను, అమ్మ భాషను గౌరవించి ఆదరించాల్సిన బాధ్యత అందరిపై ఉందని, తెలుగు సాహిత్యానికి తెలుగు భాషకు చారిత్రాత్మక గుర్తింపు ఉందని, ప్రపంచంలో అత్యంత ఆదరణ పొందుతున్న భాష తెలుగు భాష అని ఆయన కొనియాడారు. ప్రస్తుతం పాశ్చాత్య నాగరికతకు అలవాటుపడి తెలుగు భాషను అశ్రద్ధ చేయడం బాధాకరం అన్నారు. మాతృభాష వస్తే మిగతా భాషలన్నీ సులువుగా నేర్చుకునే అవకాశం ఉందన్నారు. రష్యా, జపాన్, చైనా లాంటి దేశాలలో శాస్త్రవేత్తలు కూడా మాతృభాషలోనే పరిశోధనలు చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మాతృభాషను ప్రోత్సహించాలని, తెలుగు సాహిత్యాన్ని విద్యార్థులకు తెలియజేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. నెల్లూరు జిల్లా నుంచి వసుజ్యోతి చారిటబుల్ ట్రస్టు చైర్మన్ జే.వసుంధర కూడా సత్కారం అందుకున్నారు.



## వధూవరులను ఆశీర్వదించిన , డైరక్టర్ పి.ఆయూబ్ ఖాన్

**నెల్లూరు, నవంబర్ 23, ప్రభాతవార్త –వైద్యం :** నెల్లూరులో కస్తూరిదేవి గార్డెన్స్‌లో ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ జయకృష్ణారెడ్డి కూమార్తె వివాహ మహో త్సవ కార్యక్రమంకు హాజరై వధూవరులను ఆశీర్వ దించిన దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ డైరెక్టర్ పి. ఆయూబ్ ఖాన్, జనరల్ మేనేజరల్ కృష్ణారెడ్డి, సూపరింటెండింగ్ ఇంజనీర్ కే.రాఘ వేం ద్రం, విశ్రాంత ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ కృష్ణ ప్రసాద్ పాల్గొ న్నారు.



## జాతీయ సేవా పథకం కార్యక్రమం ముగింపు

**ఇందుకూరుపేట, నవంబర్ 23, ప్రభాతవార్త :** ఇం దుకూరుపేట ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవి ద్యాలయం శ్రీ వెంకటేశ్వర వ్యవసాయ కళాశాల నాలు గో సంవత్సరం బీఎస్సీ అగ్రికల్చర్ విద్యార్థులచే గత ఏడు రోజుల నుండి జరిగిన జాతీయ సేవా పథ కం ముగింపు కార్యక్రమం ఆది వారం జరిగింది. మం డల ంలోని పున్నూరు గ్రామంలో జాతీయ సేవాపథకం వ్యవసాయ విద్యార్థులచే గ్రామ సుభ్రత వ్యవసాయ విద్యార్థులు చెట్లు నాటుట, ఆరోగ్యంపై అవగా హన, పశువైద్య శిబిరం, స్వయం సహాయక సంఘాలతో సమావేశం వంటి ప్రజా సేవ కార్యక్రమాలు నిర్వ హిం చారు. ముగింపు సమావేశంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి రాజేష్ మాట్లాడుతూ పున్నూరు గ్రామ ప్రజలు విద్యార్థులకు అందించిన సహకారం మరువలేనిదన్నారు. విద్యార్థులు ఈ శిబిరం ద్వారా తెలు సుకు న్న సామాజిక విలువలు భవిష్యత్తులో ఉపయోగపడతాయన్నారు. అనంతరం అగ్రికల్చర్ విద్యార్థులు ప్రజ లు తమకు అందించిన సహకారానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మధుసూదన్, సుబ్రహ్మణ్యం, చెంచు కిషోర్ యాదవ్, వ్యవసాయ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.



## వీరబ్రహ్మేంద్ర స్వామి విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న ఎమ్మెల్యే

**కావలి, నవంబర్ 23, ప్రభాతవార్త:** కావాలి పట్టణంలోని లతా థియేటర్ ఎదురుగాఉన్న వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయం నందు ఆదివారం జరిగిన విగ్రహ ప్రతిష్ఠ,మహా కుంభాభిషేకం కార్యక్రమాలలో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి పాల్గొనడం జరిగి ంది .ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు,వార్డు నాయ కులు ఎమ్మెల్యేకు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు.కావలి నియోజకవర్గం ప్రజల సుఖ సంతో షాలతో ఉండాలని ఆలయంలో ప్రత్యేక పూజ లు నిర్వహించి అనంతరం ఎమ్మెల్యే దగుమాటి మాట్లాడారు భవిష్యత్తులో కావలి కనకపట్నం అవుతుందని ముందుగానే తెలియజేసిన ఏకైక దేవదేవుడు బ్రహ్మంగారేనని పేర్కొన్నారు.బ్రహ్మంగారి ఆశీస్సులతో కావలిని నిజమైన కనకపట్నం చేసి చూపిస్తానని తెలియజేశారు.ఈ ప్రాంతం అనేక దేవాలయాలతో సాంస్కృతికంగా, ఆధ్యాత్మికంగా ఎంతో పవిత్రతను కలిగి ఉందని తెలియ జేశారు. మొట్టమొదటి బ్రహ్మంగారి ఆల య నిర్మాణం కూడా ఇక్కడే ప్రారంభమైందని గుర్తుచే శారు. ఆల యాన్ని అద్భుతంగా తీర్చిదిద్దిన కమిటీ సభ్యులను అభినందించడం జరిగింది.ఈ ప్రాంత అభివృద్ధికి 50 లక్షల రూపాయలను కేటాయి స్తున్నట్టుప్రకటించడం జరిగింది.మొత్తం2 కోట్ల 20 లక్షల రూపాయలతో అబి.వృద్ధి పనులు త్వరలో ప్రారం భిం చడం జరుగుతుందని తెలియజేశారు. కావలి పట్టణంలో అతిపెద్ద 100 అడుగుల రహదారి కూడా ఈ ప్రాంతంలో నిర్మించబడుతుందని తెలిపారు.పూర్వీకులు ఈ ప్రాంతంలో దేవా లయాల నిర్మాణానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చారని, ఇక్కడి ఆలయాలకు కొద్ది దూరంలో ఉన్న శ్రీ కలు గోళ శాంభవి ఆలయం ఈ ప్రాంత ఆధ్యాత్మికతను పెంచుతోందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆల య కమిటీ సభ్యులు,ఆలయ అర్చకులు,భక్తులు, టిడిపి నేతలు పాల్గొన్నారు.



